క్లుప్తంగా

గుట్కాలు విక్రయించొద్దు

అర్వపల్లి : ప్రభుత్వ నిషేధిత గుట్కాలను వ్యాపారులు విక్రయించవద్దని అర్వపల్లి ఎస్ఐ ఎస్కె. యాకూబ్ కోరారు. గురువారం అర్వపల్లిలోని కిరాణదుకాణాలు, పాన్‌షాప్‌లను తనిఖీ చేశారు. గుట్కా, పాన్‌పరాక్, అంబర్ పొట్లాల విక్రయాలను ప్రభుత్వం నిషేధించిందని చెప్పారు. దుకాణదారులు నిషేధిత వస్తువులను విక్రయించకూడదని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి విక్రయాలు జరిపితే టాడా యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవం


ప్రత్యేక పూజలు చేస్తున్న గ్రామస్తులు

చివ్వెంల : మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామంలో గురువారం బొడ్రాయి వార్షికోత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ అనంతుల మధు, చైతన్య యువజన మండలి అధ్యక్షుడు భాష్పంగు సునీల్, గుద్దెటి మధుసూదన్, వాసు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

చివ్వెంల : మండల పరిధిలోని ఎంజీనగర్ తండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మా (70) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. దీంతో అతడి మృతదేహాన్ని పలువురు నాయకులు సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, గుగులోతు నాగు నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాలు ప్రారంభం


నూతనకల్ : ఫర్టిలైజర్ షాపును ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ జయసుధ

నూతనకల్ : రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించాలని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి దుకాణదారులను కోరారు. గురువారం మండల పరిధిలోని చిన నెమిల క్రాస్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహాలక్ష్మి ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ సీడ్స్ షాపును ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, నేండ్ర మల్లారెడ్డి, సురుగు రామచంద్రయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : యువత స్వశక్తితో ఎదిగి ఆర్థిక అభివృద్ధి సాధించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సంపెట శ్రీనివాస్ ఏర్పాటు చేస్తున్న శ్రీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపును ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి, మద్దెల భిక్షపతి, మద్దెల మల్లయ్య, మద్దెల యాకయ్య, శ్యాంరెడ్డి, బింగి భిక్షపతి, శిలివేరు సోమయ్య, రంగయ్య పాల్గొన్నారు.

చిహ్నం మార్పు సబబు కాదు

మునగాల : తెలంగాణ చిహ్నంలో ఉన్న చార్మినార్, కాకతీయ తోరణం, జయ జయహే పాటలో ఉన్న పదాలను రాచరికపు ఆనవాళ్ల పేరుతో తొలగించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం సబబు కాదని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన మునగాలలో విలేకరులతో మాట్లాడారు. చిహ్నంలో చార్మినార్ వంటి చారిత్రాత్మక కట్టడాలను తొలగించకుండా, జయ జయహే తెలంగాణ పాటలోని పదాలను తొలగించకుండా అవసరమైతే తెలంగాణ అస్తిత్వాన్ని ఇంకా ఇనుమడింప చేయాలని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సహచర మంత్రివర్గం పునరాలోచన చేసి మార్పును తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

మునగాల : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తూముల వీరస్వామి తెలిపారు. గురువారం ఆయన దేవాలయంలో విలేకరులతో మాట్లాడారు. జయంతి సందర్భంగా హనుమాన్ పతాకావిష్కరణ, అఖండ దీపారాధన, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీహనుమాన్ భక్త సమాజం, శివభక్త సమాజం, భక్తబృందం పాల్గొననున్నట్లు తెలిపారు.


ముస్తాబైన ఆలయం

సమస్యలకు నిలయంగా రైతు వేదికలు


రామన్నగూడెంలో ఊరికి దూరంగా నిర్మించిన రైతు వేదిక



ప్రహరీ లేని తిమ్మాపురం రైతు వేదిక

- కొన్నేళ్లుగా నిలిచిన నిర్వహణ నిధులు
- సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు

అర్వపల్లి : నిర్వహణ నిధులు రాక రైతు వేదికల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. తుంగతుర్తి నియోజకవర్గంలోని 6 మండలాల్లో 17 రైతు వేదికలను ఏర్పాటు చేశారు. తుంగతుర్తి మండలంలో 3, తిరుమలగిరి మండలంలో 2, జాజిరెడ్డిగూడెం మండలంలో 2, నూతనకల్ మండలంలో 4, నాగారం మండలంలో 3, మద్దిరాల మండలంలో 3 చొప్పున రైతు వేదికలను నిర్మించారు. 2021 జూన్‌లో రైతు వేదికల ఏర్పాటు జరిగింది. రైతువేదికల నిర్వహణకోసం నెలకు రూ.9 వేల చొప్పున చెల్లిస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. కానీ కేవలం ఆరు నెలలు మాత్రమే నిర్వహణ నిధులను విడుదల చేశారు. తర్వాత కొన్నేళ్లుగా ఈ నిధులు నిలిచిపోయాయి.

కొరవడిన మౌలిక సదుపాయాలు..

గతంలో రైతు వేదికల్లో అవసరమైన సిబ్బందిని నియమించలేదు. కనీసం అటెండర్లను కూడా నియమించకపోవడంతో నిర్వహణ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీంతో ఏఈవోలు, ఏఈఓలే నిర్వహణ చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రస్తుతం వారే తమ సొంత డబ్బులతో వీటి నిర్వహణ చూస్తున్నారు. వేదిక శుభ్రం చేయించడం, మంచినీరు, విద్యుత్ సరఫరా తదితర వాటిని వ్యవసాయ అధికారులే చూస్తున్నారు. ముఖ్యంగా ఈ వేదికల్లో కనీస వసతులు కొరవడ్డాయి. విద్యుత్ బిల్లులు కూడా పేరుకుపోతున్నాయి. మరుగుదొడ్లు, మూత్రశాలలు నిరుపయోగంగా మారాయి. కనీసం వాచ్‌మెన్ లేకపోవడంతో ఆకతాయిలు వేదికలను ఎక్కడికక్కడ పాడు చేస్తున్నారు. వేదికలకు గ్రిల్స్ కిటికీలు ఏర్పాటుచేయడంతో దుమ్ము, దూళితో నిండిపోతున్నాయి. ఊరికి దూరంగా వీటిని నిర్మించడంతో రక్షణ లేకుండాపోయింది. ఇప్పటికైనా అధికారులు నిర్వహణ నిధులను విడుదల చేసి, వేదికల్లో కనీస వసతులు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

రైతు వేదికలను పట్టించుకోవాలి



“రైతు వేదికలను ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసింది. కానీ కనీస వసతులు కల్పించకపోవడం, వీటి నిర్వహణ నిధులు విడుదల చేయకపోవడంతో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. వెంటనే నిర్వహణ నిధులను విడుదల చేసి సమస్యలను తీర్చాలి. - వజ్జె శ్రీనివాస్, రైతు సంఘం నాయకుడు

ప్రహరీలు నిర్మించాలి



“రైతు వేదికలకు ప్రహరీలు లేక ఆకతాయిలు వాటిని పాడు చేస్తున్నారు. అలాగే వేదికల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు పనిచేయడం లేదు. రైతు వేదికల్లో సమస్యలను పరిష్కరించి, వీటిలో సమావేశాలకు వచ్చే రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి. - సయ్యద్, రైతు

6న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు

నూతనకల్ : జూన్ 6న మండల కేంద్రంలో నిర్వహించే సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. గురువారం మండల కేంద్రంలోని తొట్ల మల్సూర్ స్మారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తుంగతుర్తి, నూతనకల్, మద్దిరాల మండలాల పార్టీ సభ్యులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వానాకాలం పెట్టుబడి కింద రైతు బంధును జూన్‌లోనే ఇవ్వాలని, సబ్సిడీ విత్తనాలు, ఎరువులను సకాలంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కోట గోపి, మండల కార్యదర్శులు బుర్రి శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, క్లోపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు

నేడు సూర్యాపేటలో మారోజు వీరన్న వర్ధంతి సభ

నూతనకల్లు : సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించే మారోజు వీరన్న 25వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చామకూర నర్సయ్య ప్రజలను కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం 3దశాబ్దాల క్రితమే మారోజు వీరన్న కులవర్గ సిద్ధాంతాన్ని ప్రజలకు అందించినట్లు తెలిపారు. బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమాలను నిర్వహించారని అన్నారు. వర్ధంతి సభకు మేధావులు, అభిమానులు అధిక మొత్తంలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల వెంకట్‌రెడ్డి, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ లూనవత్ నాగేందర్‌నాయక్, నకిరకంటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.


నూతనకల్ : మాట్లాడుతున్న నర్సయ్య

అర్వపల్లి : తెలంగాణ మలిదశ దిక్సూచి, కుల–వర్గ పోరాట సిద్ధాంతకర్త మారోజు వీరన్న 25వ వర్ధంతిని శుక్రవారం సూర్యాపేటలో నిర్వహిస్తున్నట్లు సామాజిక తెలంగాణ మహాసభ జిల్లా కన్వీనర్ దడిపల్లి వెంకట్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. సీపీయూఎస్ఐ(ఆర్ఎం), సామాజిక తెలంగాణ మహాసభ, బహుజన శ్రామిక రాజ్యాంల ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

మూతబడిన బడులను తెరిపించాలి


రామలింగాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న సామాజిక అధ్యయన వేదిక సభ్యులు

నూతనకల్లు : మూతబడిన పాఠశాలలను తెరిపించి విద్యను అందించాలని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య కోరారు. గురువారం నూతనకల్ మండల పరిధిలోని రామలింగాపురం బద్యాతండా ఆవాస ప్రాంతాలకు వెళ్లి మూతపడిన పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆవాస ప్రాంతాల్లోని బడులను మూసివేడయం వల్ల పేద విద్యార్థులకు విద్య దూరం అవుతుందని తెలిపారు. మూతబడిన బడులను తెరిపించి విద్యార్థుల నమోదు ప్రక్రియను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక కోకన్వీనర్ రేపాక లింగయ్య, చామకూరి నర్సయ్య, నారబోయిన వెంకట్ యాదవ్, ఆవుల నాగరాజు, నకిరకంటి వెంకన్న, దీకొండ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం అందజేత


తిరుమలగిరి : వెలిశాలలో ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు


అర్వపల్లి : కొమ్మాలలో ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరి : వెలిశాల గ్రామానికి చెందిన మొగిలి రాములు ఇటీవల మృతి చెందారు. దీంతో గురువారం మృతుడి కుటుంబ సభ్యులకు ఇదే గ్రామానికి చెందిన కుంభం సతీష్ గౌడ్ రూ.10 వేలు, చిలుకల శ్రీశైలం రూ.3 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు వేణురావు, ఎల్లంల యాకయ్య, అశోక్ యాదవ్, సమ్మయ్య, వెంకన్న, రమేష్ గౌడ్, ఎల్లయ్య, వీరారెడ్డి, క్రాంతి, వీరసోములు, జహంగీర్, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన అల్లి భారతమ్మ ఇటీవల మృతిచెందారు. దీంతో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబీకులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే నెల్లుట్ల లహరి రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో వైద్య ఖర్చుల కోసం రూ. 3వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ తాడూరి రామకోటి, డాక్టర్ గడ్డం వెంకన్న, బయ్య కృష్ణ, గుండగాని యాకస్వామి, వల్లెపు రమేష్, దూదిగామ సంపత్, ఎస్. సైదులు, డి. శేఖర్, ఎ. అశోక్, కె.స్వామి, ఎస్. ప్రశాంత్, డి.హేమేందర్, కబాలి, స్వామి, సురేష్, సోమనర్సు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన కిరణ్‌కు సాయం

అర్వపల్లికి చెందిన ట్రాక్టర్ యూనియన్ సభ్యుడు గుడిసె కిరణ్ ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడ్డారు. దీంతో స్థానిక ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గురువారం పరామర్శించి వైద్య ఖర్చుల కోసం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కనుకు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కడారి రాంబాబు, ప్రధాన కార్యదర్శి కట్టెల రాము, కోశాధికారి సుంకరి వెంకన్న, పులిచర్ల ప్రభాకర్, బైరబోయిన సంతు, భూమయ్య, కనుకు నాగరాజు, కె.మహేష్, కట్టెల సైదులు, కనుకు సైదులు, ఎస్.అనిల్, కె.మధు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన బాలగాని మల్లయ్యకు ఇటీవల తాటి చెట్టు పైనుంచి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు గురువారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పంపించిన రూ.10,000లను మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.


అర్వపల్లి : కిరణ్‌కు ఆర్థికసాయం అందిస్తున్న ట్రాక్టర్ యూనియన్ నాయకులు


తుంగతుర్తి : గొట్టిపర్తిలో ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

మునగాల : మండల కేంద్రంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం ఆవిష్కరించి మాట్లాడారు. కార్మిక హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘం సీఐటీయూనే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, హమాలీ యూనియన్ జిల్లా నాయకులు మైసయ్య గౌడ్, జానయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగేంద్రబాబు, నాగరాజు, కోల అంజనేయులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, మండల నాయకులు రేణుక, ఉదయమ్మ, వెంకటరత్నం, శ్రీను, మోహన్, ముత్తయ్య, అంజి, సైదులు, భిక్షం, రవి, రమేష్ పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కార్మికులకు సీఐటీయూ జెండా అండగా నిలుస్తుందని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.ముత్యాలు అన్నారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం కోదాడ పట్టణంలో ఆ సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సీఐటీయూ ఆవిర్భావం నుంచి నేటివరకు దేశంలో కార్మిక, కర్షకుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తుందని ఆరోపించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మన్యం లింగయ్య, గడ్డమీద శ్రీను, వెంకన్న, సైదులు, లింగమూర్తి, ప్రసాద్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

తుంగతుర్తి : నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని సీఐ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విత్తన విక్రయ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనాల విక్రయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. విత్తన దుకాణదారులు నాణ్యమైన విత్తనాలను అమ్మి రైతులకు కచ్చితంగా రసీదు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కన్నా అధిక ధరలకు అమ్మిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దుకాణాల్లో విక్రయిస్తున్న పత్తి విత్తనాల వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. దుకాణంలో ఉన్న విత్తన రకాలను అధికారులకు తెలియకుండా అమ్మిన పక్షంలో వారి దుకాణాన్ని సీజ్ చేస్తామని అన్నారు. కాలం చెల్లిన పురుగు మందులు దుకాణాల్లో ఉంటే తక్షణమే తొలగించాలని, ఒక వేళ తమ తనిఖీలలో ఎక్కడైనా కాలం చెల్లిన పురుగు మందులు కనిపిస్తే చర్యలు తప్పవని దుకాణదారులను హెచ్చరించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఏడుకొండలు, ఏఓ బాలక్రిష్ణ పాల్గొన్నారు.


నాగారంలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న సీఐ రఘువీర్‌రెడ్డి


అర్వపల్లిలోని మనగ్రోమోర్ దుకాణంలో తనిఖీలు చేస్తున్న ఎస్ఐ , ఏఈఓ


తుంగతుర్తిలో విత్తన విక్రయ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న సీఐ శ్రీనివాస్

అర్వపల్లి : రైతులకు బిల్లులు లేకుండా విత్తనాలు అంటగడితే చర్యలు తీసుంటామని స్థానిక ఎస్ఐ ఎస్కె. యాకూబ్ విత్తనాలు అమ్మే దుకాణదారులను హెచ్చరించారు. అర్వపల్లిలోని మన గ్రోమోర్‌తో పాటు ఇతర విత్తనాల దుకాణాలను గురువారం వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యంతో కలిసి తనిఖీ చేశారు. ఈ వానాకాలం సీజన్‌కు సంబంధించి పత్తి విత్తనాలు కొనే రైతులు బోల్‌గార్డ్–2 విత్తనాల ప్యాకెట్‌కు రూ.864 చొప్పున చెల్లించాలని సూచించారు. పత్తి విత్తనాల ప్యాకెట్ల లేబుల్, విత్తనాల నిల్వ, నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల యజమానులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగారం : రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం నాగారం, ఫణిగిరి, వర్ధమానుకోట గ్రామాల్లో పోలీసులు, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. వానాకాలం సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాలు విక్రయించినప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. డీలర్లు విత్తనాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, బిల్‌బుక్‌లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఆయనతోపాటు ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఏఓ గణేష, ఏఈఓ రమ్యతేజ, పోలీస్ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

అక్రమ డొనేషన్లను అరికట్టాలి

మునగాల : రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న అక్రమ డొనేషన్లను అరికట్టాలని బహుజన స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంపటి సైదులు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మేనేజ్‌మెంట్ సీట్లతో పాటు కన్వీనర్ కోటా సీట్లకు ప్రైవేటు కళాశాలలు లక్షల్లో డొనేషన్లు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. డొనేషన్ల కింద రూ. రెండు లక్షల నుంచి పది లక్షల వరకు ఆయా కళాశాలలు వసూలు చేస్తున్నాయని, అటువంటి కళాశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యామండలి అధికారిని కోరారు. బీసీ విద్యార్థుల ఫీజులు పూర్తిగా ప్రభుత్వమే భరించాలని కోరారు. పేద విద్యార్థులు డొనేషన్లు కట్టలేక ముఖ్యమైన కోర్సుల్లో చేరలేకపోతున్నారని వాపోయారు.

పశు వైద్యశిబిరం

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో గురువారం ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 277 పశువులకు టీకాలు వేశారు. ఉచిత టీకాల కార్యక్రమాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. అర్జున్ కోరారు. కార్యక్రమంలో తిమ్మాపురం పశువైద్యశాల వీఎల్‌ఓ కేఎస్ఎస్.పద్మ, గోపాలమిత్ర సూరారపు అర్జున్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం


వర్ధమానుకోటలో స్వామివారి కల్యాణానికి హాజరైన భక్తులు


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నాగారం : నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 29వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణాన్ని భక్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారి కల్యాణం, అభిషేకం, ఎదుర్కోళ్లు, పూర్ణహుతి, మహానైవేద్యం, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను వైభవంగా జరిపారు. అనంతరం స్వామి వారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మేడోజు పోతులూర చారి, మేడోజు రామబ్రహ్మాచారి, బొల్లు వీరయ్యానాయుడు, మేడోజు ఆంజనేయులుచారి, ఆకుల వెంకటయ్యగౌడ్, పోతులూరి చారి, ఆకుల శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

- గ్రామాల్లో రక్షణ కంచెలు లేకుండా ఇష్టారీతిన ఏర్పాటు
- జనసంచారం ఉండే ప్రాంతాలు కావడంతో పొంచి ఉన్న ప్రమాదం

మద్దిరాల : మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఎలాంటి రక్షణ గోడలు లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో ఏదో ఒక చోట నిత్యం విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇళ్ల మధ్య, రహదారుల వెంట రక్షణ కంచెలు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో పాదచారులు, మూగజీవులు, చిన్నపిల్లలకు ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. మండల పరిధిలోని ముకుందాపురంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలో రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఒకే స్తంభానికి చేతికి అందే ఎత్తులో ఏర్పాటు చేశారు. మామిండ్లమడవ గ్రామంలో మూల మలుపు వద్ద, చిన్ననెమిల గ్రామంలో ఆర్అండ్‌బీ రోడ్డు పక్కన, గోరెంట్లలో బస్టాండ్ సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చేతికి అందే ఎత్తులో ఉన్నాయి. వాటికి ఎలాంటి రక్షణ కంచెలను నిర్మించకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి వాటి చుట్టూ రక్షణ గోడలను నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


గోరెంట్లలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు


ముకుందాపురంలో..

సామూహిక జన్మదిన వేడుకలు


సన్మానం పొందుతున్న రిటైర్డు ఉద్యోగులు

కోదాడరూరల్ : ఉద్యోగులు రిటైర్‌మెంట్ తర్వాత ప్రశాంతమైన జీవితాన్ని గడపుతూనే సేవా కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో కేక్ కట్ చేయించి మాట్లాడారు. వృద్ధాప్యంలో మానసిక సమస్యలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు, యువత సన్మార్గంలో నడిచేలా రిటైర్డ్ ఉద్యోగులు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం వారిని శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య, కోదాడ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, బొల్లు రాంబాబు, వెంకటేశ్వరరావు, జగన్‌మోహన్‌రావు, లక్ష్మీనర్సయ్య, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.